క్లుప్తంగా

దేవీ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు


పూజలందుకున్న అమ్మవారు

ఎచ్చెర్ల: కుంచాల కుర్మయ్యపేట గ్రామంలోని దేవీ ఆశ్రమంలో శుక్రవారం సందర్భంగా దేవీ అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రీతికరమైన రోజుకావటంతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు చేశారు. అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

బాలా త్రిపుర సుందరీదేవికి అభిషేకాలు


అమ్మవారికి అభిషేకాలు

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని బాలా త్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకాలు చేశారు. పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ నేతృత్వంలో అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో విజయదుర్గ


విజయదుర్గ అమ్మవారు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నానుబాలవీధిలో విజయదుర్గా దేవి ఆలయంలో ఫల్గుణమాస శుక్రవారం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు ఆరవెల్లి సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఓటే వజ్రాయుధం


ఎచ్చెర్ల: ఎస్ఎంపురంలో ర్యాలీ చేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: ఓటే వజ్రాయుధమని వక్తలు అన్నారు. మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్.ఎం.పురం పంచాయతీలో వెలుగు, సచివాలయ సిబ్బంది, ఆశవర్కర్లు, ఎస్‌హెచ్‌జీ సంఘాల సభ్యులు శుక్రవారం ఓటుపై అవగాహన ర్యాలీ చేశారు. ఓటు నమోదు, ఓటు వినియోగాన్ని వివరించారు.

రెడ్‌క్రాస్ సైనికుడి సేవా స్ఫూర్తి


రక్తదానం చేస్తున్న పవన్‌కుమార్

శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్ సైనికుడిగా సేవలు అందిచండంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఎస్‌డీపీ రక్తదానం చేసి ఓ తల్లి ప్రాణాలు కాపాడి సేవా స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచిన గడిశెట్టి పవన్‌కుమార్ సేవలు అభినందనీయమని రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆర్.సత్యవతికి అత్యవసర పరిస్థితుల్లో ఏ-పాజిటివ్ ఎస్‌డీపీ రక్తం అవసరమైందని, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ గ్రూప్ ద్వారా సమాచారం తెలుసుకుని హేమసుందర్‌తో పాటు పవన్‌కుమార్‌లు రక్తదానం చేశారు.

జోరుగా ప్రచారం


ఎన్నికల ప్రచారంలో పరిమళ

రణస్థలం: మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా రణస్థలం మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ ప్రచారంలో దుసుకెళుతున్నారు. కొచ్చెర్ల పంచాయతీలో ఆమె ఎన్నికల ప్రచారంలో శుక్రవారం పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సీఎం జగన్ పరిపాలన సాగించారన్నారు. మత్స్యకారుల జీవితాల్లో జగన్ వెలుగులు నింపారని తెలిపారు. ఎమ్మెల్యేగా గొర్లె కిరణ్‌కుమార్, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బస్వ దురుగు బాబు, కార్పొరేషన్ డైరెక్టర్ చిల్ల వర్షిణిరెడ్డి, మహిళా మండలి అధ్యక్షురాలు గురాన మానస, గ్రామ నాయకులు మూగి సన్యాసి, చుక్క రమణ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని పలు చర్చిల్లో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకాకుళం మహిళా కళాశాల రోడ్డులోని క్రైస్తవారాధన చర్చిలో గుడ్ షెపర్డ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగీకులు గోడి జోసెఫ్ మాట్లాడుతూ శుభశుక్రవారంగా ఎందుకు పిలుస్తారో వివరించారు. కార్యక్రమంలో నిస్సీ గోడి, విజయరత్నం తదితరులు పాల్గొన్నారు.

- చిన్నబజారులోని తెలుగు బాప్టిస్టు చర్చి వద్ద సంఘ కాపరి ఆధ్వర్యంలో క్రీస్తు శిలువపై పలికిన ఏడు వాక్యాల ధ్యానాలు చేశారు. అనంతరం ప్రార్థనలు నిర్వహించారు.
- శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల రోడ్డులోని సహాయమాత ఆలయంలో బిషప్ రాయల విజయకుమార్ నేతృత్వంలో శిలువ ఆరాధన నిర్వహించారు. చర్చి పాదర్ కె.పాల్ భూషణ్, పాస్టర్ ఎస్.జేమ్స్, పాదర్ పుష్పనాథం తదితరులు పాల్గొన్నారు. టౌన్‌హాలు రోడ్డులోని సెయింట్ థామస్ చర్చిలో ఫాదర్ జయపాల్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి.
- పాస్టర్ చల్లా కరుణాకర్ ఆధ్వర్యంలో కల్వరి ప్రేయర్ టెంపుల్‌లో గుడ్ ఫ్రైడే సందర్భంగా శిలువపై ఏసుప్రభువు చెప్పిన ఏడు మాటలను వివరించారు. కార్యక్రమంలో ఎస్తేర్ రాణి, తిమోతి, సైమన్‌రాజు, సౌభాగ్యవతి పాలు, కాలేబు తదితరులు పాల్గొన్నారు.
- డగ్లస్ హైస్కూల్‌లో కీస్టోన్ చర్చిలో పాస్టర్ జోయల్ ఆధ్వర్యంలో శుభ శుక్రవార ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో లిడియా జాన్, హనా జోసీ పాల్గొన్నారు.
- స్టేడియం వద్ద సెయింట్ జాన్స్ లూథరన్ చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో టి.రాజ్‌కిరణ్, సుధాకర్, డేవిడ్ రాజు, టి.జె.హెన్రీ, దేవానంద్, బి.జె.రమేష్ కుమార్, శామ్యూల్ రాజ్, సుధాకర రెడ్డి, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.


క్రైస్తవారాధన మందిరంలో ప్రార్థన చేస్తున్న పాస్టర్


తెలుగు బాప్టిస్టు చర్చిలో క్రైస్తవ గీతాల ఆలాపన


వర్షిప్ చర్చి ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు వేషధారికి శిలువ వేస్తున్న దృశ్యం


ట్రినిటీ బాప్టిస్టు చర్చిలో ప్రార్థనలు


సహాయమాత ఆలయంలో ప్రార్థనలు


కల్వరీ ప్రేయర్ టెంపుల్‌లో క్రైస్తవారాధనలు


కీస్టోన్ చర్చిలో ప్రార్థనలు


సెయింట్ జాన్స్ లూథరన్ చర్చిలో ప్రార్థనలు

ఎన్‌ఎసీఎల్ కార్మికుల ఔదార్యం


అమ్మలమ్మకు సాయం అందజేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: అరిణాం అక్కివలసలోని నాగార్జున అగ్రికెమ్ పరిశ్రమ (ఎన్‌ఏసీఎల్) కార్మికులు తోటి కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. పరిశ్రమలో పనిచేస్తున్న గాడు పారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ కుటుంబం జీవనాధారం కోల్పోయిన నేపథ్యంలో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులంతా తమ ఒకరోజు వేతనాన్ని మృతుని కుటుంబానికి ఇవ్వాలని నిర్ణయించుకుని అమలు చేశారు. శుక్రవారం పరిశ్రమ వద్ద నిర్వహించిన యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఒకరోజు వేతనంగా వచ్చిన రూ. 1.7 లక్షలను సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.వరదరాజు, ఎం.రమణ, కోశాధికారి ఎల్.చిరంజీవి చేతులు మీదుగా మృతిని భార్య అమ్మలమ్మకు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సీహెచ్ సత్యన్నారాయణ, ఎల్.అప్పయ్య, లక్ష్మణరావు, చిన్న, పి.వెంకటరమణ ఉన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి


పార్టీ శ్రేణులతో పేరాడ రమేష్

గార: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ధర్మాన ప్రసాదరావు, ఎంపీ పేరాడ తిలక్‌లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తిలక్ సోదరుడు రమేష్ పిలుపునిచ్చారు. గార మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులను, ముఖ్య నాయకులను శుక్రవారం కలిశారు. జెడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు మార్పు ధర్మారావు స్వగృహానికి వెళ్లి పార్టీ పరిస్థితులపై చర్చించారు. బూరవెల్లి, అంబళ్లవలస, శాలిహుండం, పూసర్లపాడు, బోరవానిపేట, వమ్మరవల్లి, బోరవానిపేట, కళింగపట్నం, గొంటి పంచాయతీల్లో ఎంపీటీసీలు, సర్పంచ్‌లను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని, పేదల పక్షపాతిగా పేరుతెచ్చుకున్న పార్టీని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మార్పు సుజాతమ్మ, వైస్ ఎంపీపీ అరవల రామకృష్ణ, సర్పంచ్‌లు మార్పు పృథ్వీరాజ్, మళ్ల నారాయణమూర్తి, ఆరంగి రమణమూర్తి, సుగ్గు మధురెడ్డి, కోట రామారావు, తమ్మిన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

తప్పిన తాగునీటి ఎద్దడి

- శాలిహుండం ప్రాజెక్టుకు అద్దె బోర్లతో నీరు
- వేసవి కావడంతో నదిలో నీటి లభ్యత తగ్గుదల


అద్దె బోర్లు ద్వారా శాలిహుండం ప్రాజెక్టు బావిలోకి నీరు పంపిస్తున్న దృశ్యం

గార: మండల ప్రజల దాహార్తిని తీర్చే శాలిహుండం రక్షిత మంచినీటి పథకానికి నీరు అందించే వంశధార నదిలో నీటి లభ్యతలో భారీగా తగ్గుదల వచ్చింది. వేసవి ప్రారంభంలోనే ఈ పరిస్థితి తలెత్తడంతో అధికారులు వెంటనే అద్దెబోర్లు తీసుకొచ్చి ప్రాజెక్టుకు నీరు వచ్చేలా చూస్తున్నారు. మండలంలోని 72 గ్రామాలకు శాలిహుండం ప్రాజెక్టు నీరే ఆధారం,. ముఖ్యంగా సముద్రతీర ప్రాంతంతోని ఆరు పంచాయతీల్లో ఉప్పునీరు వస్తుండటంతో నిరంతరం నీరు అందించాల్సిన పరిస్థితి. కళింగపట్నం, కె.మత్స్యలేశం, బందరువానిపేట, తోనంగి, వత్సవలస, శ్రీకూర్మం వంటి పంచాయతీల్లోని అన్ని తీర ప్రాంత గ్రామాలకు ఈ ప్రాజెక్టే అధారం. గార గ్రామం వద్ద ఉన్న పంపుసెట్‌తో 35 హెచ్‌పీ మోటారు ద్వారా ఓపెన్ బ్యాలెన్స్‌డ్ రిజర్వాయర్ ట్యాంకుకు ఎక్కించి కొన్ని గ్రామాలకు నీరు అందిస్తున్నారు. నదిలో బావి ద్వారా నీరు అందకపోవడంతో ప్రాజెక్టు సమీపంలోని 3 అద్దెబోర్లు తీసుకొని నిరంతరం నీరు సరఫరా చేస్తున్నారు. ఇటీవల గొంటి పంచాయతీలో నీరు లేక ఇబ్బందులు పడుతున్న విషయమై ఇటీవల 'సాక్షి'లో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీంతో అధికారులు చర్యలు తీసుకోవడంతో రోజు విడిచి రోజు నీరు అందడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు విత్తనాల పంపిణీ


రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని ఖాజీపేట, అరసవల్లి గ్రామాల్లో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు వేసవి పంట విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ పి.తవిటినాయుడు మాట్లాడుతూ రబీ సీజన్‌లో మొక్కజొన్న పంట అనంతరం పొలాలను ఖాళీగా ఉంచకుండా వేసవి పంటలు వేయడం ద్వారా భూగర్భ జలాలు ఆవిరి కాకుండా కాపాడుకోవచ్చన్నారు. వేసవి దుక్కుల పేరిట నేలను పలుమార్లు దున్నడం వల్ల నేలలోని తేమ ఆవిరైపోవడమే కాకుండా ఉపయోగకర సూక్ష్మ జీవులు కనుమరుగు కాకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్త అప్పలసూర్యనారాయణ, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి మహర్దశ


నాడు: టీడీపీ ప్రభుత్వం హయంలో ఆస్పత్రి భవనం


నేడు: వైఎస్సార్‌కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇలా..


ఆస్పత్రి లోపలి భాగం

జి.సిగడాం: వైద్య రంగానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చింది. పీహెచ్‌సీలను సైతం కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా తీర్చిదిద్దింది. దీంతో మెరుగైన వైద్య సేవలు అందుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం జి.సిగడాంలోని 24 గంటల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 70 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేశారు. 70 రకాల రక్తపరీక్షలు, 143 రకాల మందులను అందిస్తున్నారు. ప్రసూతి, ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉన్నాయి. రోగుల కోసం ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు.

టీడీపీ హయాంలో..

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పీహెచ్‌సీలో ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు. దీంతో రోగులు ఇక్కడకు వచ్చేందుకు ఇష్టపడేవారుకాదు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో అన్ని సౌకర్యాలు చేకూరాయి.

అన్నీ అందుబాటులో..



కార్పొరేట్ ఆస్పత్రికి దీటుగా పీహెచ్‌సీ ఉంది. ఆధునిక వైద్యపరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయి. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ ప్రత్యేక వైద్య సేవలను అందిస్తున్నారు.
– మీసాల సత్యవతి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

అరసవల్లి: శ్రీకాకుళం రూరల్ మండలం కనుగులవానిపేట 33/11 కె.వి. సబ్‌స్టేషన్ పరిధిలో ఆర్‌డీఎస్ఎస్ విద్యుత్ ఆధునీకరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆపరేషన్స్ ఈఈ బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. కనుగులవానిపేట, కళ్లేపల్లి, మోపసుబందరు, ఇప్పిలి, పెద్ద గణగళ్లవానిపేట తదితర గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నిరుపేదకు ఆర్థిక సాయం

ఇచ్ఛాపురం రూరల్: మండలం కేదారిపురం గ్రామానికి చెందిన జీరు సీతమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆమె కష్టాన్ని చూసిన కేదారిపురం గల్ఫ్ ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం ఆమెను పరామర్శించి రూ.20 వేల నగదు అందజేశారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ


సీతమ్మకు నగదు అందిస్తున్న గల్ఫ్ ఫౌండేషన్ సభ్యులు

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. స్థానిక డీటీ గాయిత్రి ఆధ్వర్యంలో స్క్వాడ్ బృందం కార్లు, ద్విచక్ర వాహనాలు, ప్రైవేటు బస్సులను శుక్రవారం తనిఖీ చేశారు. జమ్ము కూడలి, సత్యవరం జంక్షన్, మడపాం టోల్‌గేట్‌ల వద్ద తనిఖీలు చేపట్టారు.

పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ

ఆమదాలవలస రూరల్: దన్నానపేట గ్రామం సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎ.గోపి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చే నెల ఒకటి నుంచి 24వ తేదీ వరకు ఉచిత శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేస్తామన్నారు. శిక్షణ అనంతరం నమూన పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు. పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాసేందుకు ఏప్రిల్ ఐదో తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం 96662 09696 నంబర్‌ను సంప్రదించాలి.

రేపటి నుంచి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవం


మాట్లాడుతున్న ఆలయ ట్రస్ట్, కమిటీ సభ్యులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలోని రంగనాయకీ, గోదా సమేత రంగనాథస్వామి ఆలయ జీర్ణోద్ధర పునః ప్రతిష్ట మహోత్సవం విజయవంతం చేయాలని ఆలయ ట్రస్ట్ సభ్యులు కోరారు. ఆలయం ఆవరణలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ నెల 31వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ప్రత్యేక పూజలు, ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రర్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 1974 ఏడాదిలో నిర్మించిన ఆలయం జీర్ణోద్ధరణ కావటంతో పునఃప్రారంభించినట్లు వివరించారు. ట్రస్ట్, కమిటీ, దాతలు సహకారంతో ఆలయం నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి త్రిదండి చినజియర్‌స్వామి రూ. 30 లక్షలు విరాళం ఇచ్చి పోత్సహించారని, ఆలయ పునఃప్రారంభ మూహూర్తం ఆయనే కట్టినట్లు వివరించారు. నాలుగు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఏప్రిల్ 4వ తేదీన పునఃప్రారంభం చినజియర్ స్వామి ద్వారా జరుపుతామన్నారు. దేవాలయ సేవా ట్రస్ట్ ప్రతినిధులు.. సీఏ పైడి రంగనాథం, పైడి రాములు, సూర శ్యామలరావు, పైడి నాగేశ్వరరావు, పైడి ముఖలింగం పాల్గొన్నారు.

'ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి'

శ్రీకాకుళం న్యూకాలనీ: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షులు సాయిశ్రీనివాస్ కోరారు. ఎస్టీయూ శ్రీకాకుళం జిల్లాశాఖ కార్యవర్గ సమావేశం శుక్రవారం ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు ఎస్‌వీ రమణమూర్తి అధ్యక్షతన శ్రీకాకుళంలో జరిగింది. ఈ సందర్భంగా సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ జీఓ 117 వల్ల ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. ప్లస్ టు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎఫ్ఆర్ 22(బి) మేరకు వేతన స్థిరీకరణకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే విద్యాపరమైన సంస్కరణలు విద్యను పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గాల ప్రజలకు దగ్గర చేసేవిగా ఉన్నాయని.. అయితే అధికారులు అనుసరిస్తున్న వైఖరి సరికాదన్నారు. బోధనేతర సిబ్బందికి జేఎల్స్‌గా పదోన్నతులు కల్పిస్తుండగా, అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు జేఎల్ పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎస్‌వి రమణమూర్తి మాట్లాడుతు జేఎల్స్‌గా అర్హులైన స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మినాయుడు, ఆర్థిక కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండలశాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ఎచ్చెర్ల మండలం ఎస్ఎంపురం పంచాయతీకి చెందిన 15 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ సమక్షంలో శుక్రవారం చేరాయి. టీడీపీ నాయకుడు బొత్స శశిభూషణ్ ఆధ్వర్యంలో 15 దళిత కుటుంబాలు చేరడం శుభపరిణామని ఎమ్మెల్యే అన్నారు. పార్టీలో చేరిన వారిలో బలగ హరిబాబు, బలరాం, రామయ్య, మడపాన దాలయ్య, దాసరి పోలయ్య, లింగాల సురేష్, దుర్గారావు, రాకోటి రామారావు, పారసాన తిరుపతి, నేతల రవికుమార్, మడపాన కృష్ణారావు, బలగ రామారావు, వై.గోపాల్ ఉన్నారు.